కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి

కొత్తగూడెం అర్బన్: నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 21: తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని శనివారం కొత్తగూడెం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ డి.పుల్లయ్య నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ అమ్జద్ పాషా, ఆర్ఐలు సూర్యనారాయణ, ఆలీమ్, సిబ్బంది ప్రమీల, రాజేశ్వరి, శిరీష, చైతన్య, మీరాబీ, జావిద్, నరేష్, దవల్‌రాజు, సాయి, సాగర్, లక్ష్మీనారాయణ, నహీద్, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 21: ఇల్లెందులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో బాపూజీకి ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ టి.ప్రభాకర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త మృతి

దమ్మపేట, సెప్టెంబరు 21: మండలానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చలపతి శనివారం గుండెపోటుతో మృతిచెందారు. మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ములకలపల్లి, సెప్టెంబర్ 21: మండలంలోని బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం పరామర్శించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు శనగపాటి సీతారాములు, కోండ్రు సుందర్, సున్నం సుశీల, పుష్పాల చందర్‌రావు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ రద్దు చేయాలి

దమ్మపేట రూలర్, సెప్టెంబర్ 21: కార్మికుల హక్కులను హరిస్తున్న లేబర్ కోడ్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కార్మిక నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ స్థానిక కార్యాలయంలో శనివారం ఆయా కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. సీఐటీయూ నాయకుడు అర్జున్ మాట్లాడుతూ.. లేబర్ కోడ్ బిల్లు ఆమోదం పొందిన సెప్టెంబర్ 23వ తేదీన తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని, లేబర్ కోడ్ బిల్లు ప్రతులను దహనం చేయాలని కార్మికులను కోరారు. నాయకులు ధర్మా, వీరబాబు, మోరంపూడి శ్రీనివాసరావు, కొప్పుల శ్రీను పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల లబ్ధిదారుల ధర్నా

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 21: ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల్లో ఇళ్లు కట్టుకున లబ్ధిదారులు.. తమ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాలన్న డిమాండుతో శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 'సేవ్ మున్సిపాలిటీ' కన్వీనర్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోరుతూ గవర్నర్‌కు లేఖలు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 21: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అమలయ్యేలా చూడాలని కోరుతూ మండలంలోని రొంపేడు పంచాయతీలోని రైతులు గవర్నర్‌కు శనివారం లేఖలు (పోస్ట్ కార్డులు) పంపించారు. బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అజ్మీరా భావ్‌సింగ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు రాంబాబు, బాల, వీరన్న, సారయ్య, మోతీలాల్, అంజి, వెంకన్న, లక్ష్మి, రమాదేవి, రామచందర్, వీరయ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి వీధిలో తాగునీటి కటకట

- పది రోజులుగా తాగునీరు అందని వైనం
- ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

పంచాయతీ పంపు నుంచి వచ్చిన ఇసుక

దమ్మపేట, సెప్టెంబర్ 21: మండల కేంద్రం అయినప్పటికీ తాగేందుకు గుక్కెడు నీరు అందని పరిస్థితి. మండల కేంద్రంలోని బ్రహ్మంగారి వీధిలో పది రోజులుగా మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడతున్నారు. వీధిలో ఓ కుటుంబానికి పైపులైను ద్వారా మంచినీటి సరఫరా జరగాల్సి ఉన్నప్పటికీ మెయిన్ లైన్ నుంచి వచ్చే పైపు ద్వారా కుళాయి నుంచి ఇసుక రావడంతో ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి ఆ ఇసుకను ఒకచోట చేర్చాడు. ఈ విషయమై వాటిని మరమ్మతులు చేయడంతో పాటు ఇసుక రాకుండా చూడాలని పంచాయతీ కార్యాలయం చుట్టూ పది రోజులుగా తిరుగుతున్నా కార్యదర్శి, సిబ్బంది పట్టించుకోవడంలేదు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌ను 'నమస్తే' వివరణ కోరగా బ్రహ్మంగారి వీధిలో కుప్పాల కృష్ణ ఇంటి వద్ద కుళాయిలో ఇసుక వస్తుందని, నీటి సరఫరా జరగడంలేదని తన దృష్టికి వచ్చిందన్నారు. సామాన్లు తెచ్చుకుని మరమ్మతులు చేసుకోవాలని చెప్పలేదని, సిబ్బంది దురుసుగా మాట్లాడితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మరమ్మతుల సామాన్లు మీరే తెచ్చుకోవాలి

మంచినీటి సరఫరా కావడంలేదని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి చెప్పాను. సిబ్బంది అత్యుత్సాహంతో మరమ్మతు పనులు మీరే చేసుకోవాలని, సామాన్లు కూడా మీరే తెచ్చుకోవాలని బదులిచ్చారు. ఈ విషయాన్ని కార్యదర్శికి చెప్పినా పట్టించుకోలేదు. పది రోజులుగా మంచి నీరు రాక నానా అవస్థలు పడుతున్నాం.

– కుప్పాల కృష్ణ, బాధితుడు, దమ్మపేట

సీమంతాలు.. అక్షరాభ్యాసాలు

దమ్మపేట: గర్భిణులకు సీమంతం..

టేకులపల్లి: చిన్నారులకు అక్షరాభ్యాసం..

ఇల్లెందు రూరల్: అంగన్‌వాడీ టీచర్ల ప్రతిజ్ఞ..

దమ్మపేట, సెప్టెంబర్ 21: మండలంలోని మందలపల్లి సెక్టార్ కొత్తూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసోత్సవాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మేరి నిర్మల నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు–అక్షరాభ్యాసాలు చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు కె.శ్యామల, ఎస్.తిరుపతమ్మ, చిట్టెమ్మ, రాములమ్మ, నీలమ్మ, నాగమణి, ఎస్.నాగమణి, బాలమ్మ, నాగసులోచన, రాంకా, చిలకమ్మ, ముత్యకళావతి, లక్ష్మికుమారి, శ్రీదేవి, మాలతికుమారి పాల్గొన్నారు.

టేకులపల్లి, సెప్టెంబర్ 21: మండలంలోని బేతంపూడి పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ మాసోత్సవాన్ని సీడీపీవో తార, సూపర్‌వైజర్ అనురాధ నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, అంగన్‌వాడీ టీచర్లు లలిత, సుగుణ, అరుణ, వెంకటనర్సమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 21: మండలంలోని రొంపేడు శేషగిరి బస్తీ, పట్టణంలోని 15వ వార్డు వెంగళరావు కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం గర్భిణులకు సీడీపీవో అరుణకుమారి సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. టీచర్లు పద్మ, అంజలి, శ్రీలత, సుమతి, కృష్ణవేణి, ఉమాబాయి, అనసూర్య, కుమారి, ఆదెమ్మ, శారద, తారాబాయి, సుధారాణి, అనిత ఖండేల్‌వాల్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్; సెప్టెంబర్ 21: మండలంలోని కేశవాపురంలో శనివారం 'పోషణ మాసోత్సవాన్ని సీడీపీవో లక్ష్మీప్రసన్న నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. సూపర్‌వైజర్లు పోషణ్ అభియాన్ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో సామూహిక సీమంతాలు

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 21: మండల పరిధిలోని రఘువాపురం పంచాయతీ బండారుగూడెం గ్రామం, రాయిపాడు పంచాయతీ ముత్తాపురం అంగన్‌వాడీల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టిచర్లు పార్వతి, మల్లమ్మ, భూలక్ష్మి, సరిత, శిరిష, పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పోషణ మాసోత్సవాలు

చర్ల, సెప్టెంబర్ 21: మండలంలోని సరిహద్దు అటవీగ్రామం చెన్నాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. సెక్టార్ సూపర్‌వైజర్ స్వరూపరాణి, అంగన్‌వాడీ టీచర్ సారక్క, చంద్రావతి, అన్నపూర్ణ, ఆశవర్కర్ దేవి పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్: గర్భిణులకు సీమంతం..

సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్లు

చెన్నాపురం అంగన్‌వాడీ కేంద్రంలో..

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

భద్రాచలం, సెప్టెంబర్ 21: భద్రాచలానికి చెందిన కృష్ణవేణి అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందగా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైన రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బాధిత కుటుంబానికి అందజేశారు. బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

తిర్లాపురంలో వైద్యశిబిరం

వైద్యశిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 21: సింగరేణి సేవా సమితి, సింగరేణి వైద్యవిభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని తిర్లాపురంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. 211 మందికి హాజరుకాగా వైద్యులు శేషగిరిరావు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి, అధికారులు భాస్కర్‌రావు, అవినాష్, అనురాధ, రామారావు, మారేశ్వర్‌రావు, రూపశ్రీ నందిని, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.

'ఏఐటీయూసీ కృషితోనే లాభాల వాటా'

మాట్లాడుతున్న సారయ్య

టేకులపల్లి, సెప్టెంబర్ 21: సింగరేణి లాభాల వాటా ఒప్పందం ఘనత తమ కృషి ఫలితమేనని ఏఐటీయూసీ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కె.సారయ్య అన్నారు. కార్మికులకు లాభాల వాటా హక్కును సాధించి పెట్టిన ఘనత తమ నేత కేఎల్ మహేంద్రకు దక్కుతుందని అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ కేవోసీ పిట్ సమావేశం శనివారం జరిగింది. సారయ్య మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులంతా ఐక్యంగా ఉండాలని, వేతనాల పెంపు తదితర హక్కుల సాధన పోరకు సిద్ధంగా ఉండాలని కోరారు. బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్, నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, గుగులోత్ కృష్ణ, షేక్ సర్వర్, బాలాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల కార్యక్రమాల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలి

పేరెంట్స్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బెక్కంటి శ్రీనివాసరావు

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 21: పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలని పాఠశాల హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉన్నప్పుడే విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులతో చర్చించే వీలుంటుందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నిర్మల, చిలకమర్రి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పల్లెల్లోకి వెళ్లండి.. వైద్యం అందించండి

–వైద్య సిబ్బందితో డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్

టేకులపల్లి: రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ భాస్కర్ నాయక్

టేకులపల్లి, సెప్టెంబర్ 21: సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది పల్లెల్లోకి వెళ్లి వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశించారు. మండలంలోని సులానగర్ పీహెచ్‌సీని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, హాజరు పట్టికను పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను ఆరా తీశారు. ఆ తర్వాత, వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. సమయపాలన పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తికీ, పరిసరాల పరిశుభ్రతకూ మధ్యనున్న సంబంధంపై పల్లె ప్రజలకు, బడి పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతి, వైద్య సిబ్బంది దేవ, జగదాంబ, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ, కౌసల్య, రాంబాబు, రమేష్‌బాబు, అరుణాదేవి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల సందర్శన

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 21: మండలంలోని రొంపేడు, కొమరారం పీహెచ్‌సీలను డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ శనివారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యాధికారులతో చెప్పారు. డాక్టర్ కవిత, డాక్టర్ లోహిత తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, సెప్టెంబర్ 21: భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

'108' వాహనంలో ప్రసవం

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 21: 108లో గర్భిణి ప్రసవించింది. మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన నిండు గర్భిణి కస్తూరి.. రొంపేడు పీహెచ్‌సీ ఆసుపత్రికి శనివారం పురిటి నొప్పులతో వచ్చింది. మెరుగైన వైద్యం కోసం ఆమెను ఇల్లెందు ప్రభుత్వాసుపత్రికి సిబ్బంది 108 వాహనంలో తరలిస్తున్నారు. మార్గమధ్యంలో ఆమె ఆ వాహనంలోనే మగ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డను ఇల్లెందు ఆస్పత్రిలో ఈఎంటీ రేణుకాదేవి, పైలట్ వేణుకుమార్ చేర్పించారు.

పంచాయతీ కార్యాలయం ప్రారంభం

పినపాక, సెప్టెంబర్ 21: మండలంలోని భూపాలపట్నంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు.

రేపు ఇల్లెందుకు మంత్రి పొంగులేటి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 21: ఈ నెల 23న ఇల్లెందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వస్తారని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. వివిధ అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభిస్తారని చెప్పారు.

గొత్తికోయల గ్రామంలో వైద్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 21: మండలంలోని శాంతినగర్ గ్రామ శివారులోగల గొత్తి కోయల గ్రామంలో శనివారం వైద్య శిబిరాన్ని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది నిర్వహించారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు లేదు. దీంతో, జిల్లా మాతాశిశు సంరక్షణ అధికారి డాక్టర్ చైతన్య, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది కలిసి వాగులు, వంకలు దాటుకుంటూ ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ గ్రామానికి నడుచుకుంటూ వెళ్లి వైద్య సేవలు అందించారు. జ్వర పీడితులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

'విద్యుత్' పాట్లు

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 21: పట్టణంలో శుక్రవారం రాత్రి ఈదురుగాలులకు చెట్లు, కొమ్మలు విరిగి పడడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అర్ధరాత్రి వరకు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను సిబ్బంది పునరుద్ధరించారు. సంత మార్కెట్ రోడ్డు, పొట్టి శ్రీరాములు వీధి, కన్యకాపరమేశ్వరి స్ట్రీట్, గౌడ బజార్, శివయ్య గారి బజార్ తదితర ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం వరకు విద్యుత్ నిలిచిపోవడంతో వినియోగదారులు నానా పాట్లు పడ్డారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రదర్శనలు

ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

చంద్రుగొండ, సెప్టెంబర్ 21: మాదక ద్రవ్యాల నిర్మూలనపై సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాకారులు శనివారం స్థానిక ప్రధాన సెంటర్‌లో ప్రదర్శనల రూపంలో అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రత తదితరాంశాలపై కూడా ప్రదర్శనలు ఇచ్చారు. ఎస్సై స్వప్న, హెడ్ కానిస్టేబుల్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ ఎస్సైకి ప్రశంసాపత్రం



ఎస్పీ నుంచి ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న ఎస్సై స్వప్న

చంద్రుగొండ, సెప్టెంబర్ 21: విధులున అంకితభావంతో నిర్వర్తిస్తూనే, వివిధ సామాజిక–చట్టపరమైన అంశాలపై ప్రజల్లో అవగాహనను పెంచేందుకు కృషి చేస్తున్న చంద్రుగొండ ఎస్హెచ్‌వో గంజి స్వప్నకు ఎస్పీ రోహిత్‌రాజ్ శనివారం తన కార్యాలయంలో ప్రశంసాపత్రం అందించారు. కానిస్టేబుల్ ఎం.కోటేశ్వరరావుకు కూడా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. వీరిద్దరినీ ఎస్పీ అభినందించారు.

మహిళా సమస్యలపై రాజీలేని పోరాటాలు

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.సీతాలక్ష్మి

భద్రాచలం, సెప్టెంబర్ 21: మహిళా సమస్యలపై పోరాటాలే ప్రధాన అజెండాగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా మూడవ మహాసభలు భద్రాచలంలో విజయవంతంగా ముగిశాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సీతాలక్ష్మి అన్నారు. శనివారం ఈ సందర్భంగా భద్రాద్రిలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులను నిర్మూలించేందుకు కావాల్సిన పోరాటాలకు రూపకల్పన చేశామని తెలిపారు.

బత్తులనగర్‌లో పూరిల్లు దగ్ధం

దగ్ధమవుతున్న పూరిల్లు

సారపాక, సెప్టెంబర్ 21: మండల పరిధిలోని బత్తులనగర్‌లో శనివారం పూరిల్లు దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో సోడె వెంకటేశ్వర్లు దంపతులు శనివారం కూలీ పనులకు వెళ్లగా ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ సామగ్రి, ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి వచ్చి పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు వేడుకున్నారు.

బాలికలపై లైంగిక దాడి.. బాలుడిపై కేసు

ఇల్లందు రూరల్, సెప్టెంబర్ 21: ఇల్లందు పట్టణంలోని ఓ కాలనీలో ముగ్గురు బాలికలపై శనివారం రాత్రి లైంగిక దాడి చేసిన బాలుడిపై శనివారం కేసు నమోదైంది. బాధిత బాలికల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఇల్లందు ఎస్సై సూర్య తెలిపారు. విచారణ జరుపుతున్నామన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇల్లందు బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని షేక్ నూర్జాహాన్ బేగం, C/o. హుస్సేన్, వయస్సు : 45సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం: ఇ.నెం. 5-10-40/1, సివిల్ లైన్, ఇల్లందు గ్రామం, ఇల్లందు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు,తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా సబ్ రిజిష్ట్రారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిజిస్ట్రేషన్, ఇల్లందు మండలం, ఇల్లందు గ్రామ పరిధిలోని సివిల్ లైన్, ఇ.నెం. 5-10-40/1, సర్వే నెం. 537, ఖాళీ స్థల విస్తీర్ణం. 252 చ॥గ॥లు, డాక్యుమెంట్ నెం. : 454/2023, గల ఆస్తికి సరిహద్దులు :తూర్పు: యం.డి.నిజాముద్దీన్, పడమర: ఫారెస్ట్ గ్రాండ్, ఉత్తరం : రోడ్డు, దక్షిణము : ST గర్ల్ హౌస్.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, ASWARAOPETA Branch Rep. by its Branch Manager it is stated that SURYAPALLI ESWAR CHANDRA PRASAD, S/o. Satyanarayana Aged : 30Years, R/o. H.No.11-85, Jangareddygudem Road, Aswaraopeta Village and mandal, Bhadradri Kothagudem District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC building bearing H.No.10-119/1, Assessment No (3322) 320213603322 along with bathroom, Latrin and Current Service No.34501-06259 in the house site to an extent of 96 Sq yards in Sy.No 1158, situated at Aswaraopeta Village and Mandal, Bhadradri Kothagudem District, SRO Limits of Kothagudem bounded by: EAST: Place of Kesiboina Venkanna 33'.6", SOUTH: Land of Kosaraju Nagabhushana rao and Others 26', WEST : Place of Panuganti Nageswaramma 33', NORTH : Gramapanchayath Road 25.6"

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:21.09.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

PASSPORT LOST

I, GULAM SAMDANI, S/o. GULAM MOHIUDDIN, R/o. H.No. 8-9-1N0001, INSIDE FORT, KHAMMAM URBAN, Khammam CITY & Khammam Dist that while shifting my home in Khilla Bazar from rented house to own house lost my Passport (No: E3410589) Those who found it please inform to below numbers
Cell : 9293712198

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

సర్వదేవబట్ల ప్రవీణ్‌కుమార్, S/o. సుధాకర్ రావు, నివాసం : ఇ.నెం. 3-7-157, పంపింగ్‌వెల్ రోడ్డు, ఖమ్మం అర్బన్ మం॥, ఖమ్మం జిల్లా అను నాక్లయింట్ ఖమ్మం నుండి వరంగల్ X రోడ్డు వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ (Gift Deed No. 5981/2021 and Sale Deed No: 7308/2018) పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు.
సెల్:9866598576

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ